

# అంతరాలు

— వి.వి. నరసమ్మ —

**పో**స్టుమాన్ రాక గమనించిన లలిత, తనకెక్కడి నుండయినా వుత్తరం వస్తే బాగుండు ననుకుంది ఇంతలోనే పోస్టుమాన్ ఆమె ఇన్విజిలేటరుగా వున్న గది వద్దకే వచ్చాడు ప్రాణాలు లేచివచ్చినట్లు భావించిన లలిత ఆశగా చూసింది అతనివంక

'సింగరయ్య కొ వా లం డీ యం ఓ వచ్చింది' అన్నమాట చెవినిబడగానే నిట్టూర్పు విడిచింది సింగరయ్య వంకజూచి తల వూపింది బయటకు వచ్చేందుకు లనుమతిస్తూ

ఉత్తరాలు వ్రాయటమంటే మహాబద్ధకం లలితకు ఎంతో ప్రాణం మీదికొస్తేగాని వ్రాయదు మహా అయితే సంవత్సరానికి ఐదారు వుత్తరాలేమైనా వ్రాస్తుందేమో

చదువుకునే రోజుల్లో లలిత ఎంతో కలివిడిగా, వుల్లాసంగా వుండేది స్నేహశీలి అనిపించుకునేది ఇరవయ్యేళ్ల ప్రాయంలో డిగ్రీ పుచ్చుకోబోతున్న లలిత, హాస్టల్‌లో మెలగేతీరు, ఎలిమెంటరీ స్కూలులో చదువుకునే చిన్నారిపాపల చిలిపిచేష్టలను స్ఫురణకు తెస్తుండేది చదువు ముగించిన తొలి రోజుల్లో చాలమంది సహ విద్యార్థినుల నుండి వుత్తరాలొస్తుండేవి

వుత్తరం వచ్చినప్పుడల్లా, రేపే జవాబు వ్రాయాలనుకునేది అంతే రోజూ రేపే అందుకే ఆమెకు వుత్తరాలు రావడం క్రమక్రమంగా తగ్గిపోయింది అప్పుడప్పుడు తండ్రీ, తోబుట్టువులూ వ్రాసేవితప్ప మరెచ్చటి నుండీ వుత్తరం రానేరావటంలేదు

తానెవరికీ వుత్తరం వ్రాయకపోయినా, తాను మాత్రం వెన్నెలకోసం చకోరంలా వుత్తరాల కొరకెదురు చూస్తుండేది

పరీక్ష రెండున్నర గంటలు—ఎంతో విసుగనిపిస్తోంది పాఠాలు జరిగేటప్పుడయితే కాలం యిట్టే గడచిపోతుంది కాలుకొద్దీ తిరిగి ఆడుకునే పసివాళ్ళని గిరిగీసి కూర్చో మంటే ఎంతగా విలవిల లాడిపోతాడో, అంతగానూ అవస్థపడాలి ఇన్విజిలేటరు ఎవరో!

టైమ్ పూర్తవకముందే ఆ గదిలోని పిల్లలంతా వ్రాయటం పూర్తిచేసి పేపర్లిచ్చేసి వెళ్లిపోయారు బ్రతుకుజీవుడా అనుకుంటూ, ఆ పేపర్లన్నీ ఆర్డిని ఆఫీసు గదిలో వొప్పగించి వెయిటింగ్ రూమ్‌లో కెళ్లింది లలిత టేబుల్ సొరుగులో వున్న వారపత్రిక తీసి తిరగేయ నారంభించింది ఇంతలో, ఒప వాడావుడిగా వచ్చాడు ఒక ఇన్‌లాండు కవరు లలిత చేతికిచ్చి పరీక్ష హాలులో పని వున్నదంటూ అంత హడావుడిగానూ వెళ్లిపోయాడు

వుత్తరం చూసిన లలిత ముఖం, వేరుశనగ నూనె ధర ఒక్కసారిగా కిలో నాలుగు

రూపాయలకు తగ్గిందంటే కలిగేంత ఆనందంతో వెలిగిపోయింది విప్పి చదవటం ప్రారంభించింది ఉత్తరం చివరి కొచ్చేసరికి ఆమె ముఖంపై చిరునవ్వు క్రమంగా మాయమై పోయింది ఒక విధమైన గాంభీర్యం ఆవహించింది

ఉత్తరం చదవటం ముగించి భారంగా నిస్వశించింది లలిత ఆలోచనా తరంగాల్లో మున్కలైంది

*            *            *

ఎదురుగా కూర్చున్న లలిత, మౌనంగా టీ త్రాగుతుంటే, విడ్డూరంగా తోచింది రవికి

చక్కని సంధ్యా సమయం కార్తీకమాసపు నులివలి చంద్రకాంత పుష్పాల సోయగాలను తిలకిస్తూ, ఉల్లాసంగా కబుర్లు జెబుతూ టీ చప్పరించే లలిత, అలా మౌనంగా వుండటం చూస్తున్న రవికి ఏమీ పాలుబోలేదు

'ఏమిటే, ముఖం అలా జేవురించింది—కందిరీగలు కుట్టినట్లుగా? కాఫీ పట్టుకుంటే ఏ కుర్రకుంకయినా ఎదురు తిరిగాడా ఏమిటి?' నవ్వుతూ ప్రశ్నించాడు రవి

''అబ్బే ! అదేంలేదు నేనెలా వున్నాను ? మామూలుగానే ఉన్నానుగా ! ఆ కప్పు యిలా యివ్వండి లోపల బెట్టొస్తా'' అని రెండు కప్పులూ తీసుకొని లోపలి కెళ్లింది

లలిత స్తబ్దతకు కారణ మేమిటో, ఇంతకూ అంతు బట్టలేదు రవికి 'స్కూలు నుంచి వచ్చినప్పటినుండి అలానే వుంది ఏమైందో మరి? వాళ్ల నాన్నగారి దగ్గర నుండి ఉత్తర మొచ్చింది అందులో మాత్ర మేముంది?—సంక్రాంతి సెలవులకు తమను రమ్మని ఆహ్వానం తప్ప తామెలాగూ, ఈ సెలవులకు వెళ్లొద్దామనే అనుకుంటు పైగా పిల్లలూ గొడవ పెడుతున్నారు—అమ్మమ్మగారింటికి పోదామంటూ మరి ఎందుకో ఈ మౌనముద్ర', అని మధన పడుతున్నాడు రవి

ఇంతకూ ఏమై వుంటుందనుకుంటూ స్కూలువైపుకు దారి దీశాడు

*            *            *

వంట జేస్తోందన్న మాటేగాని లలిత బుర్రలో ఆలోచనలు తేనెపట్టు చుట్టూ ఈగల్లా ముసురుకున్నాయి

చిక్కుడు పందిరి క్రింద రాలిన గొంగళి పురుగును పడకకుర్చీ కర్రతో చంపి..ఆక్కరను వంటింట్లోకి తీసుకొచ్చి, ''అమ్మా, బాము, బామూ, కరుత్తుంది'' అంటూ పనికి అడ్డం వచ్చిన బిందు వీపుమీద ఒకటి వడ్డించింది ఇది చూచిన శ్యామ్ తల్లి దరిదాపుల్లోకి రాకుండా ఆటల్లో లీనమై పోయాడు లలిత మనస్సంతా చికాకుగా వుంది

వంట పూర్తిచేసి, పిల్లలకు స్నానాలు ముగించి, తానూ స్నానం జేసింది పిల్లలకు అన్నం తినిపించింది

బడినుండి యింటికొచ్చిన రవి, ముందుగా మంచినీళ్ల నెపంతో వంటింట్లో దూరి లలిత ముఖంవంక జూచాడు, మూడ్ మారిందేమో నని 'అబ్బే ! లాభంలేదు' అనుకొని మంచి నీళ్లతోనే బయటకొచ్చి స్నానాని కుపక్రమించాడు

'ప్రతిరోజూ, మహా మీరే స్నానానికి నీళ్ళు తోడుకుంటున్నట్లు ఎందుకు వేషాలు ! నేనే బయట పెడతాను పదండి' కొంచెం ప్రసన్న

# తుషార క్రీడ

దివినుండి అవనికి
అవతరించిన హిమ యవనిక
జగన్నాటక రంగంపై
జరిగే వింత ఏకాంకిక

బాలసూర్య కిరణాలను,
ప్రథమ సంధ్యా చరణాలను
అర్ధ నిమీలిత నయనాలకు
అద్దుకుంటూ వచ్చిన హిమకామిని
పైన మాత్రమే కడు చల్లన,
లోన విరహాగ్నివలె వెచ్చన

ఈ హేమంత సీమంతినీ
సీమంతంలో
సంక్రాంతి సిందూర రేఖతీర్చి,
సిగలో అంగార మందార
మంజరిని కూర్చి,
చల్లదనంలో వెచ్చదనం వుందని
యెల్లరికీ తెలిపే రీతిని
కావ్య వీణాతంత్రులనుండి
క్రాంతి పవ్వు కురిపించి
శీతవాత క్రకచానికి
కోతపడే హృదయానికి
అంగార ధావిక అందిస్తూ
ఆనంద గీతిక వినిపిస్తూ !

మంచు కుక్క కాటుకు
మనిషి చచ్చి పోవడమా !
సీతువు తీతువు కూతకు
జీవకోటి బెడియడమా !

హిమవత్ పర్వతాన్ని
అగ్ని పర్వతంగ చేయగల
మహిమ నాలో వుండగా
చైతన్యాన్ని జడం కానిస్తానా !

నేనే భోగిమంటను ;
నేనే మానవతా జ్వాలయంలో
అనుక్షణం మ్రోగే
కవోష్ణ కవితా ఘంటను ;

ఈ ఘంటానాదం వినపడినంతవరకూ
కట్ట బట్టలేని, ఉండ ఇల్లులేని
కటిక దరిద్ర మానవుడు
చలి దాడికి చావడు ;

పాటి మనిషిని బ్రతికించుకోలేని
చచ్చు మనిషి బ్రతికి యేందుకు ?

ఈ తుషార యవనికను చించి
కృశాను కీలికగా రగిలించి
వణవణ వణికే అవ్వను
గజగజలాడే గువ్వను
రోగిని
బైరాగిని
నిరుపేదరాలిని
విశ్వశ్రామిక జనాళిని
కాపాడు కుంటాను
క్రాంతి గీతి పాడుకుంటాను







వదన యవుతూ పలికింది లలిత

రవి ప్రక్కకు తప్పుకున్నాడు

ఏమైనా భోజన సమయంలో సయితం లలిత 'ఆ ఊఁ—' తప్ప పెద్దగా ఏమీ మాట్లాడలేదు అలా మౌనవ్రతం సాగించడం రవికి చిరాకు కలుగజేస్తోంది

'ఈ రోజు స్కూలునుండి వచ్చిన దగ్గర నుండి చూస్తున్నా, ఏమిటో, పుట్టిమునిగి పోయినట్లు, ముఖాన ఓ నవ్వూ లేదు, నోటి నుండి మాటాలేదు ఇంతకూ ఏమి జరిగిందని? నీ ఈ చిరాకూ, పరాకూ నామీద కాదు గదా!' మంచం మీద మేను వాలుస్తూ అన్నాడు రవి

"అబ్బే మీ మీద చిరాకు పడటం • మినహా నాకు పనేముంది! చీటికి మాటికి చిరాకు పడుతుంటే భరించే పరమ శాంత మూర్తులైతిరి!" అన్నది లలిత రవి ప్రక్కనే మంచంమీద కూర్చుంటూ

కొంచెం సేపు ఆగి, "ఏమండీ, సెలవులకు తప్పక వైజాగ్ వెళదామంటారా?" అని అడిగింది మళ్లీ

"ఓహో, ఇది మరీ బాగుంది! సెలవులింకా నెలరోజులున్నాయన్నప్పటినుండీ నువ్వేమొదలు బెట్టావు—ఈ సెలవులకు తప్పక వైజాగ్ వెళ్దామంటూ, తిరుమంత్రంలా పఠించావు పైగా పిల్లలను కూడా, అమమ్మ గారింటికి వెళ్దాం, రోజూ బీచ్‌కి పోదాం—అంటూ ఒకటే పూరించేశావు ఇప్పుడేమో నా కోసరం వస్తున్నట్లు మాట్లాడుతున్నావు! అందుకే అన్నారు 'క్షణ క్షణముల్ జవరాండ్ర చిత్తముల్' అని

'అబ్బ! మీకెప్పుడూ వేళాకోళమే నేను సీరియస్‌గా అడుగుతున్నాను వైజాగ్ వెళ్లాల్సిందేనా?" నుదురు చిట్లిస్తూ పలికింది లలిత మరలా

"ఇప్పుడు హఠాత్తుగా ఏమయిందట! వెళ్దామా, వద్దా అన్న మీమాంస ఎందుకు తలెత్తినట్లు? సెలవులకు రమ్మని అమ్మమరీ మరీ కోరినట్లు వ్రాయమంది అనేగదా మీనాన్న ఉత్తరంలో వ్రాశారు"

"అదికాదు నా బాధ, ఈ సెలవులకే మా అక్క, బావా, పిల్లలూ కూడా వైజాగ్ వస్తారట' సాలోచనగా మధ్యలోనే ఆగి పోయింది లలిత

"వాళ్లూ వస్తే అందరం సరదాగా గడిపే

రూ. 12/-లలోనే రేడియో



మా కొత్త స్కీము క్రింద మీరు బ్యాటరి సెల్సుతో పని చేసే మీడియం వేవ్ పాకెట్ ట్రాన్సిస్టర్ పొందగలరు పార్సులు జపానులో తయారుచేయబడినవి సంగీతం, వార్తలు వగైరా వినండి ఉత్తమంగా పనిచేస్తుంది పోస్టేజి రు. 3 లు. వి పి పార్సెలు కొరకు వ్రాయండి. ఆమోదించబడకపోతే వెల వాపసు [illegible]

TIRUMALA TRADERS,
[illegible] Regd No 4712,
PENUGONDA (W G)


# అం త రా లు

యొచ్చుగా! నీ బుర్రలోకి విడ్డూరపు ఆలోచన లొస్తుంటాయి! పిల్లలను సెలరోజులనుండి పూరిస్తూ వచ్చావు ఇప్పుడేమో ఏమిటో అంటున్నావు' అంటూ విసుగుకున్నాడు రవి

"సరేలెండి, అలాగే వెళ్దాం" అని అన్నదే గాని, లలితలో ఏదో ముభావం నిరుత్సాహం .. కొంచెం సేపలాగే కూర్చుండి, ప్రక్కనే నెమ్మదిగా చోటుజేసుకుని దుప్పటిమీదికి లాగుకొంది

* * *

సంక్రాంతి యింకా వారం రోజులుండనగా రవి, లలిత, పిల్లలూ వైజాగ్ చేరారు అప్పటికే లలిత అక్క హేమ, ఆమె పిల్లలూ వచ్చివున్నారు అంతా సందడిగా వుంది.

* * *

తాతయ్య గారింటివద్ద, ఎంచక్కా ఎప్పుడేది కావాలంటే అది చేసిపెట్టే అమ్మమ్మ, ఆడుకునేందుకు పెద్దమ్మగారి పిల్లలు, రోజూ సాయంకాలం బీచ్ షికార్లు-బిందూ, క్యాంపులకు పట్టపగ్గాలు లేకుండా వున్నాయి సెలవులను పిల్లలావిధంగా ఆనందంగా అనుభవిస్తూవుంటే రవికి ఎంతో తృప్తిగా వుంది

కూతుళ్ళు, అల్లుళ్ళు, మనవళ్ళు అందరూ కిలకిలమంటూ, యింట తిరుగాడు తుంటే ఎంతో ముచ్చటగా మురిసి పోయారు కనకమ్మ, చలపతిరావు గార్లు రోజులట్టే గడిచి పోయాయి

తల్లీ కూతుళ్ళు రోజూ ఏదో చోటికి వెళ్ళి వచ్చే కార్యక్రమంతో తీరిక లేకుండావున్నారు

చలపతిరావుగారు ఇంజనీరుగా బాగా సంపాదించుతూన్న రోజుల్లో హేమ పెళ్ళి జేశాడు ఆయన భార్య కనకమ్మకు కూడా పెద్దమ్మాయన్నా, వాళ్ళ సిరిసంపదలన్నా ఎంతో యిష్టం హేమా వాళ్ళది బాగా కలిగిన సంసారం బస్తీలో పెద్దమేడ, మంచి వ్యాపార కూడలి స్థలంలో అద్దెకిచ్చే కొట్లు, బంగారం వ్యాపారం

తన పెద్ద కూతురు ఆస్తిపాస్తులనూ, వాళ్ళ సంపాదనను అందరూ గుర్తించాలని కనకమ్మకు ఒకటే ఆరాటం అన్నప్పుడల్లా రారుగదా, అంటూ, తమకు తెలిసిన వారి యిండ్లకు, బంధువుల యిండ్లకూ ఎడతెరిపి లేని కార్యక్రమం ఏర్పాటుజేసింది.

ఏవరింటికెళ్ళినా, హేమ రవ్వలదుద్దులు, మెడలో రవ్వలనెక్లేసు, పెద్ద పెద్ద జరీ అంచుల పట్టు చీరలూ - ధరించి వెళ్ళేది లలితకు అవన్నీ లేనూలేవు 'అందని ద్రాక్ష పళ్ళ పులుపు' అన్న సామెతగా కాక నిజంగానే లలితకు అలాంటి ఆడంబరాల మీద మోజు లేనూలేదు

బంధువుల యిండ్లకూ, పరిచితుల యిండ్లకూ వెళ్ళినప్పుడు, అక్కడ వాళ్ళంతా అక్క నగలను అదేపనిగా పరికించి చూస్తూ, ఆమె అత్తమామలను గురించి, వారి ఆస్తి, అంతస్థులను గురించి అదేపనిగా మాట్లాడు తూవుంటే, లలితకేమిటో ఒకటే చీమలు, జెర్రులు ప్రాకినట్లుండేది అక్కడ, తన వునికినే గమనించనట్లు వాళ్ళు ప్రవర్తిస్తుండటంతో అభిమానం తెచ్చిన ఆవేదనకు గురయ్యేది ఇక, కనకమ్మ! పెద్ద కూతురు సంసారాన్ని గురించి, చిలవలు పలవలుగా వర్ణించి చెప్పేది వాళ్ళతోకలిసి ఎక్కడి కయినా వెళ్ళాలంటే, ఎంతో బాధగావుండేది. రానంటే బాగుండదని అలాగే వెళ్ళివస్తుండేది.

కనకమ్మగారి క్లబ్‌ఫ్రెండ్ ఒకామె ఆరోజున వారింటికి చూడవచ్చింది ఆమె రాకకు సన్నాహంగా కనకమ్మ ఒకటే హడావుడి చేసింది వియ్యాలవారు పెళ్ళిచూపుల కొస్తారన్నట్లుగా యిల్లంతా సర్ది వేసింది

అయినా, ఇద్దరు కూతుళ్ళ పిల్లలూ అంతా చిన్నవాళ్ళే ఎంత సర్దినా ఎక్కడి వక్కడ వుంచుతారా? ఫ్లవర్ వాజ్‌లో పూలొకరు లాగేస్తే, టేబిల్‌క్లాత్ లాగేయట మింకొకరి వంతయింది కనకమ్మ కంఠశోష తప్ప, పిల్లలు తమపని మానలేదు

"లలితా, నీపిల్లల కసలు బొత్తిగా భయం లేదే, ఎంతవాగినా లెక్కేమిటన్నట్లుంటారు" విసుగ్గా అన్నది కనకమ్మ

ఎవరు అల్లరి జేసినా, తల్లి తన బిడ్డలనే విదిలించటం, ఉదయం నుండి గమనిస్తూనే వుంది లలిత పిల్లల్ని కోపపడడం తప్పనీ కాదు అమ్మమ్మకామాత్రం అధికారం లేదనీ కాదు పిల్లలను కోపపడడం దగ్గర కూడా ఆస్థి, అంతస్థును పాటించటమేనా? లలిత హృదయం ఆవిధంగా బాధగా మూల్గింది తల్లి ఏమన్నా సరే మౌనంగానే వూరుకుంది

ఆ అతిథి రానూవచ్చింది, పెద్దకూతురి వగానట్రా గురించి కనకమ్మ వర్ణనమూవిన్నది. అయితేనేం,ముద్దబంతి పూవులావున్న బిందుని


తీరని (ఎక్జిమ)



అమోఘంగా,
అతి శీఘ్రంగా
ఉపశమింప చేయుటకు

అమృతాంజన్
డెర్మల్
ఆయింట్‌మెంటు
వాడండి

ఇంకా ఇలాంటి ఇతర చర్మవ్యాధులు— తామర, గజ్జి, పొడాల పొకుడు పుండ్లు వగైరాలకు కూడా ఈ మందు అమోఘంగా పనిచేస్తుంది దీనిని వాడుట మొదలు పెట్టగానే గుణం తెలుసు కొనగలరు

FDS ADO 1922 TB

దగ్గరకు దీసుకుని, 'ఎవరీపాప'అని అడిగింది

'అది మాలలిత కూతురు హేమపిల్లలు బయటకు వెళ్లినట్లున్నారు హేమ రెండో కూతురు స్వర్ణ అచ్చం బంగారపు బొమ్మే ఎటు వెళ్లిందో'' చుట్టూ కలయజూస్తూ పలికింది కనకమ్మ

ఇక అక్కడ కూర్చుండలేకపోయింది లలిత ఏదో మిషపై లోపలికెళ్లి కూర్చుంది కొంచెం సేపుండి ఆ వచ్చిన ఆమె వెళ్లిపోయింది

* * *

పండుగ రెండు రోజులుంది తరువాత కుదరదని సినిమా ప్రోగ్రాం వేసుకున్నారు

సిరిపురం జంక్షన్‌కొచ్చి ఆటోరిక్షా ఎక్కారు హేమ పిల్లలు ముగ్గురూ, లలిత పిల్లలకంటె పెద్దవాళ్లే, అమ్మమ్మ ఒడిలో నేనంటే నేనని పోటీబడ్డారు—లలిత కూతురు బిందు, హేమ చిన్న కూతురూ, ఎంత సర్ది చెప్పినా ఎవ్వరూ వినిపించుకోలేదు చివరకు కనకమ్మ హేమ కూతుర్నే ఒళ్లో కూర్చోపెట్టుకుని, బిందూను ప్రక్కన కూర్చోమంది దానితో తల్లి ఒడిలో కెళ్లిపోయింది బిందు

తన ప్రాణాల్నెవరో పిండివట్లనిపించింది లలితకు

* * *

ఆడంబరంగా వుండే పెద్దకూతురంటే మొదటినుండీ రవ్వంత పక్షపాతంతోనే వ్యవహరించేది దానికి తగ్గట్లు, లలిత తన మాట వినకుండా బడిపంతుల్ని పెండ్లాడిందని మరీ చిన్నచూపు లేనివాళ్లంటే అంతులేని ఉదాసీన భావం కనకమ్మకు

ఇంజనీరుగా బాగానే సంపాదించాడు చలపతిరావు అయితేనేం, వచ్చింది వచ్చినట్లు కనకమ్మ దర్పాలకే హారతి కర్పూరంలా హరించుకపోయింది పైపై డాబులతో పొంతనలేని అసలు సరుకేమిటో తెలిసిన లలిత పెద్ద పెద్ద కోర్కెలు పెంచుకోనే లేదు తనతోపాటే పనిజేసే మాథమేటిక్సు అసిస్టెంట్ రవిని భర్తగా ఎన్నిక చేసుకుంది కనకమ్మ సణుగుతున్నా, చలపతిరావు మాత్రం ఎంతో సంతోషించాడు మూడు ముళ్లూ వేయించాడు మోయలేని భారాన్ని నెత్తిమీది నుండి దించుకున్నట్లుగా వూపిరి పీల్చుకున్నాడు

* * *

ముళ్లమీద కూర్చునట్లుగా గడిపి ఎలాగో సినిమా చూశాననిపించింది లలిత అయితే మనస్సంతా తల్లి ప్రవర్తన మీదనే! బుర్రలో ఆలోచనలు సుళ్లు దిరుగుతూనే వున్నాయి

'తమ ఆర్థికపరిస్థితి ఎలాంటిదయినా, తామెప్పుడూ తలిదండ్రులను దేనికీ పీడించి ఎరుగరు పైగా, అడపా, దడపా తమ్ముడి చదువుకోసం ఆర్థికంగా తోడ్పాటునే యిస్తున్నారు అయినా, అమ్మకెందుకో తమ మీద చిన్నచూపు రిటైరయ్యాక తలదాచుకునేందుకో యింటినైనా కట్టుకోలేని పరిస్థితి కల్పించింది తన డాబు, దర్పాలతోనే అమ్మ ఇంక ఎప్పటికీ మారదు' ఈ విధమైన ఆలోచనా పరంపరతోనే లలిత బుర్ర వేడెక్కిపోయింది.

సినిమా అయిపోయింది అందరూయింటికి చేరారు ఎంత ప్రయత్నించినా కంటిమీద కునుకు పట్టలేదు లలితకు

'ఏమండీ, నిద్రబోతున్నారా?' అంటూ రవిని లేపింది




'ఊఁ, ఏమిటి?' అని మూలుగుతూ ప్రక్కకు ఒత్తిగిల్లాడు రవి

'పండుగ వెళ్లిన, మరునాడే వెళ్లిపోదాం ఏం?' అన్న లలితతో, 'అలాగేలే, పండుకుని నిద్రపో' చిరాకుగా ధ్వనించింది రవి కంఠం

'మీరు ప్రతి విషయంలోనూ యింతే! ఎంతో తేలికగా కొట్టిపారేస్తారు ఈ సెలవులకు వద్దండీ అంటే వినకుండా ఆ రోజు తయ్యమంటూ బయలుదేరారు!' సణుగుతుంటూ పలికింది లలిత

తాను సర్ది చెప్పకపోతే, లలిత ఇక ఈ రాత్రంతా పిచ్చి పిచ్చి ఆలోచనలతో జాగారమే చేస్తుందనుకుని నిద్రమత్తు వదిలించుకున్నాడు రవి

'ఇప్పుడేమయింది? ఏమిటంత అర్జంటు?' అన్నాడు లలితను పరీక్షగా చూస్తూ

''అసలు మీకేమీ తెలియదు సల్లనివన్నీ నీళ్ళు—తెల్లనివన్నీ పాలనుకుంటారు జీవితమింక భరించలేను మా అమ్మ నన్నూ, అక్కనూ తేడాగా చూచినా భరించగలిగాను కాని, పిల్లల మధ్య వ్యత్యాసం చూపుతుంటే మాత్రం భరించటం నా శక్యం కాలేదండీ'' అంటూ వెక్కి వెక్కి ఏడ్వనారంభించింది.

మంచం మీద కూర్చుంది ఆమె సోదార్చటానికి ప్రయత్నించాడు రవి తాము ఈసారి సెలవులకు వైజాగ్ వచ్చినప్పటి నుండీ తన తల్లి వ్యవహరించిన తీరును గూర్చి పూస గ్రుచ్చినట్లు చెప్పింది, పెల్లుబికి వస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగుకుంటూ

'పోనోయ్, మరీ యింత సెన్సిటివ్ అయితే ఎలా? నీకు నీ పిల్లలే లోకం అంతరూ వాళ్లనే నెత్తిన పెట్టుకోవాలని నీకుంటుంది ఏమోమరి, మా మగారు మా త్రం 'మా అల్లుడు, మేమేనాడో చేసుకున్న పుణ్యం కొద్దీ దొరికాడు, ఇంతటి యోగ్యులు నూటికొక్కరు కూడా వుండరు' అంటూ కనిపించిన వాళ్లందరి దగ్గిరా, నన్ను ఇబ్బంది పెట్టేస్తుంటారు' అన్నాడు రవి

''సర్లెండి, మీకు చెప్పినా అర్థంకాదు. మా అమ్మకు నాపట్ల ప్రేమలేదని నేనటం లేదు అక్కనూ, నన్నూ సమదృష్టితో చూడకుండా, తేడా చూపటాన్నే నేను భరించలేకున్నాను ఇతరులెవరో మనల్ని ఎలాచూచినా లెక్కజేయను కన్నతల్లే యిలా వ్యత్యాసం చూపెడితే భరించటం కష్టంకాదూ?'' అంటూ కళ్ళు తుడుచుకుంది లలిత

'సరేలే పడుకో ప్రొద్దుబోయింది. నాకు కళ్లు మంటలు బెడుతున్నాయి' అంటూ తన మంచంమీదికెళ్లిపోయాడు

మరునటిరోజే లలితా వాళ్ల ప్రయాణం.

* * *

చలపతిరావు లలితను ప్రక్కగదిలోకి పిలిచి పిచ్చాపాటీ మాట్లాడాడు ఆ తర్వాత నెమ్మదిగా కుటుంబ విషయాలలోకి వచ్చాడు

''తమ్ముడు ఛార్టర్డ్ అక్కౌంటెంట్ పరీక్షకు ట్రెయినింగ్ అవటానికి అప్రెంటిస్‌గా చేరటానికి ఓవెయ్యి రూపాయిలయినా అవసరమవుతాయి మీరేమయినా సర్దుతామంటే చేర్పిద్దామని .. ఆలోచిస్తున్నా'' అంటూ నీళ్లు నమిలాడు

'దీనికింత ఆలోచనదేనికి నాన్నా, చేర్పించేసెయ్యండి వెంటనే' అంది లలిత

'అది కాదమ్మా! నువ్వామాటే అంటావని తెలుసు కాని, అడగాలంటే నాకే బాధ—

కూ తు రి ద గ్గ ర తీసుకోవాల్సొచ్చిందే అని మీ అమ్మ, ఆఫీసరు భార్యననే అహంకారంతో వ్యవహరించినతీరే నన్నీ పరిస్థితిలో పడేసింది'' అన్నారాయన కళ్లు మూసుకుంటూ

'గతించిన దానికెందుకులేగాని నాన్నా, ఈ

## అ ం త రా లు

వెయ్యి రూపాయలు అవసరమనే విషయం అమ్మకు తెలుసా ?'అని అడిగింది

'తెలియకపోవటమేమిటి ? తెలియనట్టు


ఋతుక్రమం ఆలస్యమైతే ?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన క్రమముగాకాక పోయిన,బాధతో కూడిన,లేక ఆగిపోయినబహిష్టకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును




ప్రతిపోదిహారకును

1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను అమోఘముగాను పనిచేయును ....
2 ఏస్థితియందును ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు

FULL COURSE 28 TABLETS Rs. 11/-
HALF COURSE 14 TABLETS Rs. 5.50

Mfrs SEENU & Co., MADRAS-81

Avileble at all leading Chemists & Druggists.



డెట్ ఉతికే బిళ్ల

సబ్బు కంటె $1\frac{1}{2}$ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది ఉప్పు నీళ్లలో కూడ.




ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—డెట్ ఉత్తమ తయారుతో!

Shilpi HPMA 50/73 tel


పటిస్తుంది—అంతే ఇప్పటికీ తన ఖర్చులో పైసా తగ్గించుకోదు' విధిగా ధ్వనించింది ఆయన కంఠం

'డబ్బువిషయం అక్కతో ప్రస్తావించమని అమ్మనలహా యివ్వలేదా నాన్నా ?' విషయం తెలుసుకోవాలన్న కుతూహలంతో అడిగింది లలిత

'అక్కని అడగటమే ? అమ్మో యింకా నయం! అదెలా యివ్వగలుగుతుంది ? కాక పోయినా, పెద్దింటి వియ్యాలవారు వాళ్ల దగ్గర మా పరువు పోదూ?'' పేలవంగా నవ్వుతూ అన్నాడాయన

'అబ్బే, వూరికే అడిగాను నాన్నా ! మేము వెళ్లగానే వెయ్యి రూపాయలకు డ్రాఫ్టు తీసుకుని పంపిస్తాములే వాడిని చేర్పించి బాగా శ్రద్ధతో కృషిచేసేలా చూడండి ఛార్టర్డ్ అక్కౌంటెంట్ పరీక్షలో ప్యాసయ్యాడంటే మంచి భవిష్యత్తు వుంటుంది కాని అందులో ప్యాసయ్యే వాళ్లు చాలా తక్కువ శాతం మాత్రమే వున్నట్టు కనిపిస్తోంది చాలావరకు కృషిమీదనే ఆధారపడి వుంటుందనుకుంటాను ' అని కాస్త నిస్పృహగా అంటుండగా, కనకమ్మ వచ్చి కేకేసింది, పిల్లలకు పాలు త్రాగించటానికని లలిత లేచి వెళ్లిపోయింది !

* * *

హేమ, లలిత లిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు కూతుళ్లకు, మనుమలకు, మనుమరాండ్రకు బట్టలు తీసుకుంది కనకమ్మ

'లలితా- ఇదిగో నువ్వీ చీరె తీసుకో, స్కూలుకు కట్టుకుపోవటానికి నీకు ఫుల్ వాయిల్ చీరెలయితేనే బాగుంటాయని ఇది తీసుకున్నానే'

'ఇదిగో యిది హేమకు '

'హేమా, మీ అంతస్తుకు తగ్గట్టు పట్టు చీరెలు పెట్టే వోపికలేయింది ఇప్పటికి ఈ నైలెక్సు చీరె తీసుకో,' అంటూ ఆ చీరె పెద్దకూతురి చేతి కందించింది

తిరిగి వెళ్లబోతున్న క్షణంలో కూడా లలిత మనస్సు బాధతో మూలిగింది

'ఆర్థిక స్థితిగతులు ఎంతటి అంతరాన్ని సృష్టిస్తాయి! ఒకే రక్తం పంచుకని పుట్టిన వాళ్లయినా, తల్లి చేతుల్లో నయినం ఎంతటివివక్షతకు గురయ్యేట్టు చేస్తాయి''